
# మనం
## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం | 24 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 7




### మల్లన్న సాగర్ పంప్‌హౌజ్ వద్ద
# నీటి పంపింగ్



తొగుట, సెప్టెంబర్, 23, మనం న్యూస్: తొగుట సాగర్ మండలం తుక్కాపూర్ గ్రామంలోని మల్లన్న సాగ ర్‌లో ఈనెల 7వవ తేదీ ప్రారభమైన నీటి పంపింగ్ ద్వారా శనివారం వరకు 16 రోజుల్లో 4.5 టిఏంసీలు రిజర్వా యర్ లోకివిడుదల చేయడం జరిగిం దని డిఈఈ శ్రీనివాస్‌రావు తెలి పారు. మల్లన్న సార్ ప్రాజెక్టును గత 2022 ఫిబ్రవరి 23న సీఎం కేసీఆర్ ప్రారంభించగానే నీటిని పంపింగ్ చేసి సిరిసిల్ల నియోజకర్గంలో గరిష్టం గా 15 టిఎంసీల సామర్థ్య ంతో నిల్వ ఉంచామన్నారు. సిద్దిపేట, దుబ్బాక, సిరిసిల్ల నియోజకవర్గాల్లోన 91 ట్యాంక్‌లు, చెక్‌డ్యా మ్‌లు, రెండు సీజన్‌లలో నింపేందుకు రిజర్వా యర్లలో నిల్వ ఉన్న నీటి నుండి 24 టిఎం సీల ద్వారా కూడా ట్యాంకుల ఫీడింగ్ చేస్తున్నామని, నిండు వేసవిలో కమాండ్ ఏరియాలో భూగర్భ జలా లు 76 అడుగుల నుండి 36 అడుగుల వరకు పెరగడం వల్ల కమాండ్ ఏరియాలో పంటలకు బోర్ వెల్‌ల ద్వారా పుష్కలంగా నీరు అందించడం జరుగు తుందన్నారు. ఈనెల 7వ తేదీ నాటికి మల్లన్న రిజర్వాయర్‌లో నీటి పరిమాణ 10.90 టిఎంసీల నీరు అందుబాటులో ఉంటుందన్నారు ఈనెల 26 రోజుల్లో మరో 4.5 టిఎంసీల నీటిని చేయడం పూర్తి కాగా మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 15.50 టిఎంసీల నీరు నిల్వ ఉంటుందన్నారు.

# ఆయిల్‌ఫామ్ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

2లో



# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### నాణ్యతలో ఎలాంటి లోపం ఉండద్దు

### అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్



2లో

# సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి



### -జెడ్పి ఛైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి

### -జిలాలలో 80, 857 మంది రైతులకు రుణమాఫీ

### -జిల్లా కలెక్టర్ డా. శరత్

సంగారెడ్డి, సెప్టెంబర్, 23, మనం న్యూస్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని జెడ్పి ఛైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి కోరారు. సంగారెడ్డి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఛైర్మన్ మంజుశ్రీ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి అధ్యక్షులు ఆయా మండలాల్లోని సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. సమస్య లను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జెడ్పి ఛైర్మన్ ఆదేశించారు. ఈ సందర్భంగా జెడ్పి ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ సమావేశంలో సభ్యులు అడిగే ప్రశ్నలకు సరైన వివరాలు ఆయా శాఖల అధి కారులు ఇవ్వాలన్నారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల అధ్వర్యంలో చేపట్టిన వివిధ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆమె సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను

మిగతా 2లో..

# సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి

మొదటి పేజీ తరువాయి..

పరిష్కించడంలో అధికారులు సహకరించాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 80, 857 మందికి రుణమాఫీ జరిగిందని, సుమారు 60 వేల మంది రైతులకు 358 కోట్ల కొత్త పంట రుణాలు ఇప్పించామని తెలిపారు. జిల్లాలో 85 శాతం ప్రసవాలు ప్రస్తుతం ప్రభుత్వాసుత్రుల్లో జరుగుతున్నాయన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకు సూచించారు. ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ప్రభుత్వం సంక్షేమం అన్నది ప్రతి ఒక్కరికి చేరేలా చూడాలన్నారు. అనంతరం జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కొత్త కొత్త





ఆలోచనలతో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అనంతరం మహిళా బిల్లు ఆమోదం పొందినందుకు సభాముఖంగా మహిళలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మీనాక్షి మాట్లాడుతూ పార్లమెంట్‌లో మహిళా బిల్లు పాస్ అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కంది ఎంపిపి సరళా పుల్లారెడ్డి మాట్లాడుతూ మహిళల పోరాట ఫలితంగానే మహిళా బిల్లు ఆమోదం పొందిందన్నారు. అనంతరం ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ నరోత్తం, టిఎస్ఐడిసి ఛైర్మన్ మహమ్మద్ తన్వీర్‌లను సన్మానించారు. ఈ సమావశంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, డిసిఎంఎస్ ఛైర్మన్ శివకుమార్, జెడ్పి సిఈఓ ఎల్లయ్య, జిల్లా అధికారులు, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, కో ఆప్షన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః జిల్లాలోని వ్యవసాయ అధికారులతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు జిల్లాకు కేటాయించిన లక్ష్యా న్నికి అనుగుణంగా ఆయిల్ పామ్ సాగయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులకు సూచించారు. శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలోవ్యవసాయ శాఖ, ఉద్యానవన, ఆయిల్ ఫెడ్ కార్పోరేసన్ శాఖలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా క్లస్టర్ల వారీగా, ఏఓ, ఏడిఏ, ఏఈఓ, ఆయిల్ ఫెడ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు అత్యంత లాభదాయకమైన పంట ఆయిల్‌పామ్ సాగు జిల్లాలో వేగవంతం చేయాలన్నారు. ఏఈఓలు రైతుల వద్దకు వెళ్లి ఆయిల్ పామ్ సాగు చేయడం వల్ల కలిగే లాభాలు వివరించి వారిని పంట సాగుకు ప్రోత్సహించాలన్నారు. సాగులో దశలు రైతులను ఎంపిక చేయడం, డిడి కలెక్షన్‌లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు నాటడం ప్రక్రియలు వెంటవెంటనే నిర్వహించాలన్నారు. బెజ్జంకి మండలంలో ఆయిల్‌పామ్ సాగు నత్తనడకన సాగుతుండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో క్లస్టర్‌వైస్‌గా ఎలాంటి ప్రణాళికతో పూర్తి చేస్తారో వివరణ ఇవ్వాలన్నారు. ఏఈఓ తమతమ మండలాల్లోని పనిలో వెనుకబడిన క్లస్టర్లను రోజుల వారీగా పర్యవేక్షణ చేయాలన్నారు. పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్నకారు రైతులను కూడా ఆయిల్ ఫామ్ వైపు మళ్లించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి వందశాతం లక్ష్యా న్ని చేరుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఓఎస్‌డి చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డి.ఎడ్ ద్వితీయ సంవత్సర పరీక్షల దృష్ట్యా 144 సెక్షన్ అమలు

### పోలీస్ కమీషనర్ శ్వేత

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః సిద్దిపేట జిల్లా కేంద్రంలో డి.ఎడ్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతున్నందున సిద్దిపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సిపి శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25వ తేదీ నుండి అక్టోబర్ 3వ తేదీ వరకు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4 గంటలకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్ష కేంద్రం సమీపంలోని జిరాక్స్ సెంటర్లన్నీ మూసి ఉంచాలన్నారు. పరీక్షకు పోలీస్ శాఖ తరుపున భద్రతాపరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు.

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



హుస్నాబాద్,సెప్టెంబర్ 23,(మనం న్యూస్)ః పట్టణ కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ సూచించారు. పట్టణ కేంద్రంలో వైకుంఠదామం, నూతన మున్సిపల్ కార్యాలయ భవనం, వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ భవన నిర్మాణాల్లో ఎలాంటి నాణ్యత లోపించిన కాంట్రాక్టర్ పై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. డిసెంబర్‌లోగా మున్సిపల్ కార్యాలయ భవనాన్ని పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆమె సూచించారు. ఆనంతరం మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్త్రీలు బ్యాంకును ఆమె సందర్శించారు. ఆమె వెంట మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్‌ఛైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్ నళిని, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, ఈఈ వీరప్రతాప్, కో-ఆప్షన్ మెంబర్ శంకర్‌రెడ్డి, ఏఈ సాయి ప్రణీత్, ఆర్.ఐ.కృష్ణ, మెప్మా సీవో రాజు, ఈఈ రవి, తదితరులున్నారు.

## పార్టీ అనుచరులకే బిఆర్ఎస్ పెద్దపీట

### మంత్రి పట్ల విసుగుచెందిన ప్రజలు
### కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం
### డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః ప్రజాక్షేత్రంలో ఓట్లు వేసి గెలిపించుకున్న ప్రజల సంక్షేమాన్ని కాదని సిద్దిపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకులు పార్టీ అనుచరులకు మాత్రమే పెద్దపీట వేస్తూ ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను చిన్న చూపు చూస్తున్నారని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. శనివారం రోజున ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలో మంత్రి హరీష్‌రావుకు వ్యతిరేకంగా ప్రజలు మాట్లాడుకుంటున్నాయని, ఇందుకు ఉదాహరణగా పలు గ్రామాల్లో బహిరంగంగానే ఫ్లెక్సీలు వెలుస్తున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలే హరీష్‌రావును ఓడించే పరిస్థితి ఉందన్నారు. బిఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగి పోయారని, వారికి ప్రజా సంక్షేమం చేకూర్చే కాంగ్రెస్ పార్టీ అవసరం ఎంతైనా ఉందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తుందని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధయక్షులు మీసం మహేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జయంత్ , కనకయ్య, గుండుకాడి నరేష్, సందబోయిన పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే

### -ఓబిసి మండల అధ్యక్షులు సాయి గౌడ్





దుబ్బాక, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదన పెట్టిందని, కానీ నేడు బీజేపి ఆ ఘనత తమదే అని చెప్పుకోవడం సిగ్గుచేటని ఓబిసి మండల పార్టీ అధ్యక్షులు సాయి గౌడ్ అన్నారు. శనివారం దుబ్బాక కాంగ్రెస్ కత్తి కార్తీక గౌడ్ క్యాంప్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కర్నాల శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతూ మొన్న జరిగిన పార్లమెంట సమావేశాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన కల్పిస్తున్నట్లు తీర్మానించిన బీజేపి 2013 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ ప్రవేశపెట్టి 2029లో అమలు చేస్తామనడం సిగ్గుచేటన్నారు. దుబ్బాక టికెట్ కత్తి కార్తీక గౌడ్ పేరు ఉండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాహుల్‌గాంధీ గత కొన్ని సభల్లో మమిళలకు పెద్దపీట వేస్తామనడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ, మలిఖార్జున ఖర్గేలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. దుబ్బాక గడ్డపై కాంగ్రెస్ పార్టీజెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. దుబ్బాక అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, రెడ్డిపోయిన శ్రీనివాస్ ముదిరాజ్, ఐరేని సాయితేజ గౌడ్, కుమ్మరి రవిందర్ చాకలి నాగరాజు, పట్నం రాములు, బిక్షపతి, ఎల్లం, దేవరాఉ, గిరిబాబు, నాగిరెడ్డి, అనిల్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ బిల్లు

- మెజార్టీ ఉన్నా ప్రవేశపెట్టేందుకు పదేళ్లు
- కమ్యూనిస్టులకు గౌరవం లేకపోతే ప్రజలకు లేనట్టే
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



హుస్నాబాద్,సెప్టెంబర్ 23,(మనం న్యూస్): ఎన్నికల ప్రచార అస్త్రంగా వాడుకు నేందుకే, రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చిందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి విమర్శిం చారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో స్థానిక అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్‌లో శనివారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు సిపిఐ ఆనాడే గీతా ముఖ ర్జీ నాయకురాలు పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ కోసం పోరాడరని ఆయన గుర్తు చేసారు. పార్లమెంటరీ సెలెక్ట్ కమిటీ అధినేత్రిగా గీతా ముఖర్జీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని సిఫార్సు చేసారన్నారు. 2014 నుండి పార్లమెంట్‌లో బిజేపికి మెజారిటీ ఉన్నప్పటికి బిల్లును ప్రవేశపెట్టేందుకు పదేళ్లు పట్టిందని ఆయన విమర్శించారు. 2024 లో ఎన్నికలు జరగనుండడం, ఇండి యా కూటమి ఏర్పాటుతో ప్రతిపక్షాలు బిజేపి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడంతో ఎన్నో వైరుధ్యాలు ఉన్నప్పటికీ రాజకీయ లబ్ధి పొందేందుకు పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిందని ఆయన ఆరోపించారు. ఓబిసి రిజర్వేషన్ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోకపోవడం, చర్చించకపోవడం బాధకరమన్నారు. మహిళా రిజర్వేషన్లు 2026లో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల డీలిమిటేషన్ ప్రక్రియ తర్వాత, 2029 ఎన్నికల్లో మాత్రమే అమలుకు నోచుకుంటుండడం విచారకరం అన్నారు. తెలంగాణలో పాగ వేసేందుకు బీజేపీ ఎన్నో ప్రయత్నాలు చేసిందని కానీ అవన్నీ పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. తెలంగాణలో ప్రజల గొంతుకగా సిపిఐ ఉంటుందన్నారు. పొత్తులంటేనే ఇచ్చిపుచ్చుకోవడమన్నారు. హుస్నాబాద్‌లో సిపిఐ ఇప్పటికే ఆరు సార్లు విజయం సాధించిందని ఆయన గుర్తు చేసారు. కర్ణాటకలో 15 నుండి 20 స్థానాల్లో సిపిఐ మద్ధతుతోనే గెలిచాయి అన్నారు. తెలంగాణలో పొత్తు విషయంలో జాతీయ నాయకులు మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. తెలంగాణలో హుస్నాబాద్, కొత్తగూడెం, వైరా, బెల్లంపల్లి, మునుగోడులో సీట్లు కావాలని అడుగుతున్నామని ఆయన స్పష్టం చేసారు. కాంగ్రెస్‌తో పొత్తు లేకున్నా హుస్నాబాద్‌లో మాత్రం సిపిఐ ఒంటరిగా కూడా పోటీ చేసేందుకు సిద్ధమవుతుందన్నారు. తెలంగాణలో ఇప్పటికే ఎన్నికల వాతావరణం వేడెక్కిందన్నారు. వచ్చే నెలలో తెలంగాణకు ఎన్నికల కమిషన్ రానుందన్నారు. ప్రజా ఉద్యమాల చరిత్ర సిపిఐ పార్టీకే ఉందన్నారు. కమ్యూనిస్టులకు గౌరవం లేకపోతే ప్రజలకు గౌరవం లేనట్టే అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కలపల్లి శ్రీనివాసరావు, సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపే మల్లేశ్, సిపిఐ నాయకులు ఎడల వనేష్, కొయ్యడ సృజన్‌కుమార్, జేరిపోతుల జనార్ధన్, తదితరులున్నారు.



## రహదారుల నాణ్యతను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ

హుస్నాబాద్,సెప్టెంబర్ 23,(మనం న్యూస్): ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద వేసిన రహదారులను అధికారులతో కలిసి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా శనివారం పరిశీలించారు. హుస్నాబాద్ మండలంలోని మడద, పోతారం(ఎస్),మహమ్మదాపూర్, ఉమ్మాపూర్, నాగారం గ్రామాల్లో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద వేసిన రహదారుల నాణ్యతను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూ చనలు చేసారు. రహదారులు చెడిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవా లని అధికారులను కోరారు. రహదారుల నిర్వహణను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఆయన వెంట ఎంపీపీ లకావత్ మానస, జడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, పంచాయతీ రాజ్ అధికారులు స్నేహ, తదితరులున్నారు.

## రంగనాయక సాగర్ వద్ద వ్యక్తి మృతి



చిన్నకోడూరు, సెప్టెంబర్, 23, మనం న్యూస్: రంగనాయక సాగర్ వద్ద వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం పెద్దకోడూరు గ్రామ శివారులో వ్యక్తి మృతదేహం ఉందని గ్రామ సెక్రటరీ రాజు దరఖాస్తు ఇవ్వగా మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం సంఘటనా స్థలం వద్ద నిర్వహించామన్నారు. గత వారం రోజుల క్రితం పెద్దకోడూరు, గంగాపూర్, లింగారెడ్డిపల్లి గ్రామ శివార్లలో అపరిచిత వ్యక్తి తిరిగినట్లుగా స్థానికులు గుర్తించారని, ఆ వ్యక్తే ప్రాజెక్టు శివారులో కాలు జారీ మృతి చెందినట్లు కేసు నమోదు చేశామన్నారు.

## తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలి

### తడి చెత్తతో ఎరువుల తయారీ

### అడిషనల్ కలెక్టర్ గరీమా అగ్రవాల్




హుస్నాబాద్,సెప్టెంబర్ 23,(మనం న్యూస్): ఇళ్లల్లో తడి, పొడి చెత్తను వేర్వేరు డబ్బాల్లో వేసి మున్సిపల్ వాహనానికి ఇవ్వాలని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమా అగ్రవాల్ అన్నారు. పొడి చెత్త సేకరణ కేంద్రం, సేంద్రీయ ఎరువు తయారీ కేంద్రాలను చూపడానికి సివి రామన్ పాఠశాల పిల్లలను స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ పిల్లలందరూ తమ తల్లిదండ్రులకు ఇంట్లో ఉన్న చెత్తను తడి, పొడి చెత్తలుగా వేర్వేరు డబ్బాల్లో వేసి మున్సిపల్ వాహనానికి అందించాలని కోరాలని ఆమె అన్నారు. పొడి చెత్తను సేకరించిన తర్వాత జరిగే రీసైక్లింగ్ ప్రక్రియను తడి చెత్తతో ఎరువు తయారు చేసుకొనే పద్ధతిని ఆమె వివరించారు. శానిటేషన్ కార్మికులు చేసే సేవను పిల్లలకు వివరించారు. ఆనంతరం శానిటేషన్ జవాన్ సారయ్యని పిల్లలతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్లు కొంకటి నళినిదేవి, కో–ఆప్షన్ మెంబర్ శంకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకన్న, మున్సిపల్ అధికారులు ఎఈ సాయిప్రణీత్, ఆర్ఐ కృష్ణ, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవి, శంకర్, డిఆర్‌సిసి ఆపరేటర్ సమత, సివి రామన్ స్కూల్ అధ్యాపకులు కిరణ్, మున్సిపల్ సిబ్బంది, తదితరులున్నారు.



## బీడి కార్మికులకు ఎమ్మెల్సీ కవిత భరోసా

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్, 23, మనం న్యూస్: బీడి కార్మికు లకు ఇచ్చే ఆసరా పెన్షన్‌కు 2014 సంవత్సరం నుండి పిఎఫ్ కటాఫ్ తేదీ ఎత్తివేసేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర బీడి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవితకు వినతి పత్రం అందించారు. శనివారం తెలంగాణ రాష్ట్ర బీడి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బీడి కార్మికులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసానికి వెళిల వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూఇనయన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుల రూప్ సింగ్, రాష్రట అధ్యక్షులు మంచె నర్సింలు, టేకేదారులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి ఐలారెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వా తెరాస ప్రభుత్వంబీడి కార్మికులకు మొట్టమొదటిసారిగా గుర్తించి వారికి పెన్షన్ ఇచ్చిన సీఎం కేసీఆర్ కార్మికుల కుటుంబాల్లో భరోసాల కల్పిస్తూ వారి ముఖాల్లో చిరునవ్వులు చిందేలా చేస్తున్నారన్నారు. బీఇ కార్మికులకు ఇచ్చే ఆసరా పింఛన్‌లకు పిఎఫ్ కటాఫ్ తేదీ 2014 సంవత్సరం తీసివేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే కొన్ని యూనియన్ల నాయకులు కార్మికులను త ప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారి మాయమాటలకు మోసపోవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా జిల్లాల బీడి టేకేదార్ల ప్రతినిదులు, బీడి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో రుద్రాక్ష ఎగ్జిబిషన్ మేళా

### ఈనెల 25న ప్రారంభం




సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్, 23, మనం న్యూస్: అతి పవిత్రమైన రుద్రాక్ష ఎగ్జిబిషన్ మేళాను సిద్దిపేటలో మొట్టమొదటిసారిగా ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు రుద్రాక్ష నిపుణులు మేనేజింగ్ గైడరెక్టర్‌దుర్గా ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలోని రత్నదీప్ సూపర్‌మార్కెట్ పైన సుశీల్ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 25న ప్రారంభించనున్నట్లు తెలిపారు. నాలుగు రోజుల పాటు ఈ మేళా కొనసాగుతుందని, ఇందులో ద్విముఖి, త్రిముఖి, చతుర్ముఖి, పంచముఖి మొదలైన ఇరవై ఒక్క ముఖాలతో కలిగిన రుద్రాక్షలతో పాటు స్ఫటిక తులస, నవరత్న మాలలు, సాలిగ్రాములు, మర్కట శివలింగాలకు సంబంధించిన దైవ మైన వస్తువులు లభిస్తాయన్నారు. ఈ ఎగ్జిబిషన్ నాలుగు రోజుల పాటు కొనసాగుతుందని, దీన్ని పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నేడు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు ఉచిత వైద్య శిభిరం



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో సిద్దిపేట ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆంబిటస్ పాఠశాలలో 24వ తేదీన ఆదివారం ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రైవేటు పాఠశాల యాజమాన్య సంఘం కార్యదర్శులు ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ ప్రైవేటు పాఠశాల యాజమాన్య సంఘం అధ్యక్షలుఉ బి. మోహన్ కుమార్, ట్రెజరరీ సి.హె.. రవిలు తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ నిత్యం పాఠ శాలలో విద్యార్థులతో తీరిక లేకుండా పాఠాలను బోధిస్తూ అనేక రకాల మానసిక ఒత్తిడిలకు గురవుతున్న ఉపాధ్యాయులకు ఇది ఒక మంచి అవకాశమన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ డా. కాశీనాథ్, మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు,వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజు, పాల సాయిరామ్, కొండం సంపత్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విపంచి కళా నిలయంలో బిసి సాధికారతపై సదస్సు



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః 33 శాతం మహిళా బిల్లులు, బిసి మహిళా వాటా ఎంత అనే అంశంపై స్పష్ట ఇవ్వాలని బిసి కులాల ఐక్యవేదిక కన్వీనర్ పోచబోయిన శ్రీహరి యాదవ్ డిమాండ్ చేశారు. సిద్దిపేటలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశలో వారు మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యునతి కోసం మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలేలు ఏర్పాటు చేసిన సత్యశోధక సమాజం ఏర్పడ్డ సెప్టెంబర్ 24వ రోజున సిద్దిపేట విపంచి కళా నిలయంలో బిసి సాధికారతపై సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఆలోచపరులారా రండి.... సమాలోచ చేద్దాం... అనే పేరుతో బిసి ఐక్యవేతిక ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేశామన్నారు. ఈ సదస్సులో మహిళా బిల్లులో బిసి మహిళలకు వాటా ఎంత దక్కుతుందని, చట్ట సభల్లో బిసిలకు రిజర్వేషన్ కల్పించాలనే పలు డిమాండ్‌లపై చర్చ జరుగుతుందన్నారు. ఈ సదస్సులో ఆలోచనరపరులు, మేధావులు, ప్రజలు అధక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## యాదవ సంఘం గణపతి పూజలో పాల్గొన్న జెడ్పిటిసి



దౌల్తాబాద్, సెప్టెంబర్, 23, మనం న్యూస్ఃమండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శనివారం జెడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని బొజ్జ గణపయ్యకు పూజలు నిర్వహించారు. వారి వెంట యాదవ సోదరులు, యువకులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి

### శాంతి భద్రతల అడిషనల్ డిసిపి ఎస్. మల్లారెడ్డి

తొగుట, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః తమ సమస్యల పై ఫిర్యాదు చేయడానికి వచ్చే వారి పట్ల పోలీసులు మర్యాదగా మాట్లాడాలని డిసిపి శాంతి భద్రతల అడిషనల్ భద్రతల అడిషనల్ ఎస్. మల్లారెడ్డి సూచించారు. శనివారం తొగుట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిసిపి తొగుట సర్కిల్ కార్యాలయంలో తొగుట, రాయపోల్, దౌల్తాబాద్ ఎస్ఐలతో స్టేషన్‌ల పరిధిలోని సస్పెక్ట్, కేడి, డిసి, రౌడీషట్స్‌పై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరుచుగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సస్పెక్ట్, కేడి, డిసి, రౌడీలపై ప్రత్యే నిఘా ఏర్పాటు చేయాలని, తరుచుగా సంబంధిత ఎస్ఐలు బ్లూకోల్ట పెట్రో





కార్ సిబ్బంది వారి కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. ఏరకమైన కేసులు నమోదువుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయాల్లో పెట్రోలింగ్, బ్లూ కోల్ట్ విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కేసుల ఛేదనలో టెక్నాలజీ బాగా ఉపయోగించాలని సూచించారు. పరిశుభ్రత పచ్చదనంతో మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పోలీస్ స్టేషన్‌లు ఉంచాలన్నారు. తొగుట, రాయపోల్ దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల మండపాల గురించి అడిగి తెలుసుకున్నారు. పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట సిఐ కమలాకర్, ఎస్ఐ లింగం, దౌల్తాబాద్ ఎస్ఐ చైతన్య కుమార్‌రెడ్డి, రాయపోల్ ఎస్ఐ రఘుపతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సహకారంతో పాఠశాలల్లో విద్యాభివృద్ధి

### విద్యాశాఖ జాయిట్ డైరెక్టర్ సోమిరెడ్డి

కొండపాక, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః సమాజ సహకారం ఉంటే పాఠశాలలు పటిష్టపడి విద్యాభివృద్ధికి ఆస్కారం ఉంటుందని జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి అన్నారు. కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో ప్రతిభా పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాఉత ఉపాధ్యాలుగా సమిష్టిగా విద్యార్థుల తల్లిదండ్రులు సహకారంతో పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల స్థాయి పెంచడానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమంతోపాటు ప్రభుత్వ పాఠశాలలను పటిష్టపరిచేందుకు ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. తల్లిదండ్రుల సహక్షంలో వారి పిల్లలను పిలిపించి సమావేశంలో విద్యార్థులను వివిధ విషయాలలో ప్రశ్నలు అడిగి విద్యార్థులచే వచ్చిన సమాధానాలతో సంతృప్తి చెందారన్నారు. అనంతరం పాఠషాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయలు బి. సత్తయ్య మాట్లాడుతూ పాఠశాలను రాష్ట్ర స్థాయిలో కాకుండా ఉపాధ్యాయులంతా జాతీయ స్థాయికి తీసుకువెళ్లడానికి ఎలాంటి చర్యలైనా చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉపాధ్యాయులు సంఘటితంగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో



పాఠశాల ఎస్ఎస్ంసి ఛైర్మన్ మల్లం ఐలయ్య , ఉప సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్, జిల్లా సక్టోరియల్ అధికారి రంగనాథ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులుగా దొమ్మాట భూపాల్ నియామకం




### నియామక పత్రాన్ని అందించిన ఎంపి ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః పార్టీ సిద్దాంతానికి ఎప్పుడైతే కట్టుబడి ఉంటారో అప్పుడే పార్టీ నమ్మిన కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తుందని దుబ్బాక మున్సిపల్ యూత్ అధ్యక్షులు దొమ్మాట భూపాల్ అన్నారు. శనివారం ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి హైదరబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో దుబ్బాక బిఆర్ఎస్ యూత్ అధ్యక్షునిగా దొమ్మాట భూపాల్‌కు నియామక పత్రాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగాఎంపి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెరాస పార్టీలో కార్యకర్తలకు ఎల్లప్పుడూ సముచిత స్థానం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు కార్యకర్త స్థాయి నుండి కంకణబద్ధులై పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. నూతన పట్టణ అధ్యక్షులు దొమ్మాట భూపాల్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు అప్పగింఇన పదవిని ఎంపి ప్రభాకర్‌రెడ్డి గెలుపుకై కృషి చేస్తానన్నారు. ఈకార్యక్యక్రమంలొ రేకులకుంట మల్లన్న ఆలయ ఛైర్మన్ రొట్టె రమేషః, కౌన్సిలర్‌లు ఆస యాదగిరి , ఇల్లందుల శ్రీనివాస్, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ ఆస స్వామి, బిఆర్ఎస్ నాకులు పల్లె రామస్వామి, మూర్తి శ్రీనివాస్‌రెడ్డి తదితతరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

## -మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్
## -మున్సిపల్ ఛైర్మన్ ఎన్.సి. రాజమౌళి

గజ్వేల్, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః సరైన పోషణ పదార్థాలు తీసుకోవడంతో మనిషికి ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి మంచి ఆహార పదార్థాలు తీసుకోవాలని గడా ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి, జెడ్పిటిసి పంగ మల్లేశంలు అన్నారు. శనిఆరం గజ్వేల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ కార్యక్రమంలో పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐసిరడిఎస్ వారి ఆధ్వర్యంఓ పోషణ పక్షం సంబరాల్లో భాగంగా పోషణ ఆహారం గురించి తీసుకోవాల్సిన చర్యల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ






రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ నేతృత్వంలో మహిళా శిశు సంక్షేమం ద్వారా లక్షలాది మంది చిన్నారులకు, గర్భిణీలకు నాణ్యతతో కూడిన పోషకాహారం అందిస్తున్న విషయాన్ని వారు తెలిపారు. మాతా శిశు సంరక్షణకు పెద్దపీట వేస్తూ తెలంగాణ ప్రభుత్వం విపల్వాత్మకమైన పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం తీసుకుంటున్న ఫలితంగా చిన్నారుల్లో రక్తహీనత గణనీయంగా తగ్గుతోందని వారుపేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండేలా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. గ్రామీణ స్థాయిలో వైద్యసేవలు అందేందుకు ప్రభుత్వం బస్తీ దవాఖానాలను సైతం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఆ. రాహుల్, సౌజన్య, అంగన్‌వాడి సిడిపిఓ వెంకటరాజమ్మ, జిల్లా పోషన్ అభియాన్ కో ఆర్డినేటర్ వెంకట ప్రసాద్, అంగన్వాడి సూపర్‌వైజర్ సునీత, భవాని, సుప్రియ, సంగీత, శ్రీలక్ష్మి, టి. సునీత, అంగన్‌వాడి కార్యకర్తలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాద వృత్తి చేపట్టిన నేరండ్ల వెంకటేష్



మిరుదొడ్డి, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః చిన్నతనం నుండే జాతీయ భావాలు కలిగిన నేరెండ్ల వెంకటేష్ తెలంగాణ ఉద్యమంలోనూ కీలకంగా వ్యవహరించారు. యూనవర్సిటీ ఎంఎస్‌డబ్ల్యూ పట్టా పొందిన అనంతరం ఎల్ఎల్‌బి పట్టా పొందారు. వెంకటేష్ బాల్యం నుండి రాష్ట్రీ స్వయం సేవక్ సంఘ్‌లో , విహెచ్‌పిలో జిల్లా బాధ్యతలు నిర్విహించారు. యూనివర్సిటీలో చదువుతూ ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఆయన సేవలందించారు. జాతీయ వాద కార్యక్రమాలు, ధార్మిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ప్రస్తుతం మండల కేంద్రంలో ఉంటూ న్యాయవాద వృత్తిని కొనసాగిస్తున్నారు. చిన్నపాటి నుండి అందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ న్యాయవాద వృత్తిలోకి రావడం పట్ల గ్రామస్తుల మిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



మిరుదొడ్డి, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మిరుదొడ్డి మండల ఏంద్రంలోని కొత్త హనుమాన్ దేవస్థానం వద్ద హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శనివారం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ యూత్ అధ్యక్షులు పసులకాడి తిరుపతి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కొత్త హనుమాన్ దేవస్థానం వద్ద వినాయకున్ని ప్రతిష్టించి తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించి తొమ్మిదవ రోజు నిమజ్జనం చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ నవరాత్రులు భగవంతుని పూజలో పాత్రులపై భగవంతుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహేష్, కుంట స్వామి, కుంట శేఖర్, కుంట ప్రవీణ్, ఆకుల ఆకాష్, కోల నవీన్, చిటికుల అజయ్, కోల సతీష్‌కుమార్, అయ్యోరి ఆంజనేయులు, తోకల కమలాకర్ రెడ్డి, గొల్ల స్వామితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్‌ల సమావేశం



సంగారెడ్డి, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః బీజేపి సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ మండల, పట్టణ అధ్యక్షులు, మండల, పట్టణ ఇంచార్జ్‌ల సమావేశం శనివారం సంగారెడ్డి జిల్లా బీజేపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపి జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా బూత్ అధ్యక్షుల నుండి మండల అధ్యక్షులు పని చేయాలన్నారు. అందరూ సమయం వెచ్చించి మూడు నెలల పాటు పని చేసి సంగారెడ్డిలో బీజేపి జెండా ఎగురవేయాలని, రాష్ట్రంలో వచ్చేది బీజేపి ప్రభుత్వమన్నారు. ఈకార్యక్రమంలో బీజేపి జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్‌రెడ్డి, సంగారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ రాములు, కౌన్సిల్ సభ్యులు నర్సారెడ్డి, చిన్న పాటిల్, మండల అధ్యక్షులు కొండాపూర్ సాయి, కంది నరసింహారెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు భూమికి బదులు భూమినిచ్చి ఔటర్ రింగ్‌రోడ్డు పూర్తి చేయాలి

### సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



గజ్వేల్, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ నియోజకవర్గంలోని గజ్వేల్ పట్టణం ఔటర్ రింగ్‌రోడ్డులో భూములు కోల్పోతున్న రైతుకు భూమికి బదులు భూమిని నష్టపరిహారంగా ఇచ్చి వెంటనే నిర్మాణం పూర్తి చేయాలని, ప్రమాదాలు నివారించాలని సిపియం జిల్లా కార్యదర్శివగర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున ఆయన మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా భూ సేకరణ పనులు ప్రారంభం జరిగిన రైతులతో చర్చించి సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. రామచంద్రాం కుటుంబం గతంలో కేజిబివి స్కూల్‌కు రెండు ఎకరాల భూమిని కోల్పోగా తాజాగా ఔటర్ రింగ్ రోడ్డులో మరో రెంఎడు ఎకరాల భూమిని కోల్పోవడం జరుగుతుందని, దీంతో తమ ఉపాధి కోల్పోవడంతో పాటు కోట్లాది రూపాయల విలువైన భూమిని కోల్పోయిందన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం మరోం చోట భూమిని కేటాయించి వారిని ఆదుకోవాలన్నారు. ఇతర ప్రాంతాల నుండి ఔటర్ రింగ్ రోడ్డు ద్వారా వస్తున్న భారీ వాహనాలు నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రాంతం నుండి వెళ్లే ప్రజలు తీత్ర అసౌకర్యంతోపాటు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. వెంటనేప రభుత్వం రైతులతో మాట్లాడి భూమికి భూమిని కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపియం నాయకులు అహ్మద్, నర్సింలు, రైతు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ - 1 రద్దు ముమ్మాటికీ సీఎం కేసీఆర్ అసమర్ధ పాలనకు నిదర్శనం

### బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్

గజ్వేల్, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు ఎంతో ఆశతో రాసిన గ్రూప్ - 1 పరీక్ష రెండవసారి రద్దు కావడం సీఎం కేసీఆర్ అసరమర్ధ పాలనకు, బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశత్వ కుటుంబ పాలనకు నిదర్శనమని సిద్దిపేట జిల్లా బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అన్నారు. శనివారం రోజున వారు విలేకర్లతో మాట్లాడుతూ గ్రూప్– 1 పరీక్ష రెండవసారి రద్దు కావడానికి ముమ్మాటకిఈ సీఎం కేసీఆర చేతకాని అసమర్థ పాలన కారణమని, యువత భవితను ప్రశ్నార్థకంగా చేసిందన్నారు. బిఆర్ఎస్ అసమర్థ సర్కార్‌కు తెలంగాణ సమాజం బద్ధి చెప్తుందన్నారు. బీజేపి డిమాండ్ చేసినట్టుగా కమీషన్ మొత్తాన్ని ప్రక్షాళన చేసి ఉంటే నేడు ఈ పరిస్థితి ఉంచేది కాదన్నారు. టిఎస్‌పిఎస్‌సి మొత్తం కమీషన్ అర్జంట్గా రీజానామా చేయాలని, డా. జనార్ధన్‌రెడ్డికి ఏ మాత్రం నైతిక విలువలున్నా స్వచ్ఛందంగా వదొలగాలని వారు డిమాండ్ చేశారు. ఈ కేసులను వెంటనే సిబిఐకి అప్పగించాలని, త్వరలో జరగనున్న గ్రూప్ - 2, మిగతా పరీక్షలన్నీ కొత్త కమీషన్ హయాంలోనే జరగాలని వారు డిమాండ్ చేశారు. ఈ కమీషన్‌పై ప్రజలకు విశ్వాసం లేదని, కేసీఆర్ కుటుంబానికి తప్ప గ్రూప్ - 1 కుంభకోణంలో కేటీఆర్ పాత్రను ఇప్పటికైనా వెలికియాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం మహిపాల్ యాదవ్, బీజేవైయం గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ మన్నె శేఖర్, బీజేవైయం ములుగు మండల అధ్యక్షులు మల్యాల స్వామి, బీజేవైయం ములుగు మండల ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్, బీజేవైయం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ క్యాన్సర్ సొసైటీ ఆధ్వర్యంలో క్యాన్సర్ పట్ల అవగాహన



మెదక్/పాపన్నపేట, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః మెదక్ జిల్లా కేంద్రంలోని ఆటోనగర్ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద శనివారం ఇండియన్ క్యాన్సర్ సొసైటీ ఆధ్వర్యంలో స్టాల్ స్టాండ్‌లు, ఫ్లిప్ చార్ట్‌లు, వీడియోల ద్వారా సామాజిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాలకు వచ్చిన భక్తులకు క్యాన్సర్ నుండి ఎలా తప్పించుకోవాలో వివరించారు. క్యాన్సర్‌ను త్వరగా గుర్తించినట్లయితే మనల్ని మనం కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జితేందర్‌రెడ్డి, ముజీద్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

## ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః బంగారు తెలంగాణ పునర్నిర్మాణంలో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఇటీవల ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌గా బక్కి వెంకటయ్యను ప్రకటించిన నేపథ్యంలో ఎంపి ప్రభాకర్‌రెడ్డితోపాటు బిఆర్‌ఎస్ శ్రేణులు ఆయనను కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేస్తారన్నారు. పార్టీలకు అతీతంగా తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. తనకు ఈ బాధ్యత అప్పగించినందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సాయిలు, ఆత్మ కమిటీ ఛైర్మన్ భాస్కర్‌చారి, వైసిపి రాజు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సాయిలు, ఆత్మ కమిటీ ఛైర్మన్ భాస్కర్ భాస్కరాచారి, వైసిపి రాజులు, ఎంపిటసిల ఫోరం మండల అధ్యక్షులు బాల మలేల్శం గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు యాదగిరి, కో



ఆప్షన్ సభ్యులు అహ్మద్, గ్రామ అధ్యోఉలు బాబు, నాయకులు లింగం, సత్యనారాయణ, భూపతి బాగులుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణం సంతృప్తికరం

## రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా



గజ్వేల్, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః గజ్వేల్ మండల పరిధిలోని బూరుగుపల్లిలలో పిఎంజిఎస్‌ఐ కింద మంజూరైన నిధులతో నిర్మించిన బ్రిడ్జి నిర్మాణం సంతృప్తికరంగా ఉందని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్‌సుల్తానియా సంతోషం వ్యక్తం చేశారు. శనివారం ఆయన బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ విజయవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దాదాపు రూ.3.57 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు జరిగాయని, ఈ బ్రిడ్జి ద్వారా రాజీవ్ రహదారి నుండి మల్లన్న సాగర్‌వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సులభంగా ప్రయాణించవచ్చన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి అన్ని విధాలుగా సహకరించిన సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, అధికారులకు బూరుగుపల్లి గ్రామస్తుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ చీఫ్ పంచాయతీరాజ్ ఏజీ సంజీవరావు, చీఫ్ ఇంజనీర్ సీతారాములు, సూపరిండెంట్ ఇంజనీర్ పి. జోగారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్‌రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అజయ్ కుమార్, మండల కో ఆప్షన్ అబ్దుల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన కేసీఆర్ ప్రభుత్వం

## -బిఎస్పీ గజ్వేల్ నియోజకవర్గ కమిటీ



గజ్వేల్, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి 1300 మంది విద్యార్థుల బలిదానాల మీద తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులపై కేసీఆర్ ప్రభుత్వం కక్ష్య పూరిత వైఖరి కొనసాగిస్తుందని బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రూప్ – 1 పరీక్ష రెండవసారి కూడా రద్దవడాన్ని నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. గతంలో టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజీ అవినీతి మీద బిఎస్పీ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం నిర్వహించడం వల్ల రద్దయిందని, ఇప్పుడు తాజాగా మళ్లీ జూన్ 11న నిర్వహించిన గ్రూప్ – 1 ప్రిలిమ్స్ పరీక్షలో బయోమెట్రిక్ తీసుకోకపోవడం, హాల్‌టికెట్ నంఎబర్ లేకుంఅ ఓఎంఆర్ షీట్ ఇవ్వడం వంటి అవకతవకలు గుర్తించి నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే టిఎస్‌పిఎస్‌సిని ప్రక్షాళణ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కేసును సిబిఐకి అప్పగించి అభ్యర్థులకు కనీసం రూ. 1 లక్ష నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో గూడూరి కర్ణాకర్, ఉపాధ్యోలుఉ గుర్రం ఎల్లం, కోశాధికారి మొండి కర్ణాకర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు



# యంగ్‌స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి వేడుకలు

గజ్వేల్, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః గజ్వేల్‌లోని ఢిల్లీవాల హోటల్ గల్లీలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి మండపంలో అతిపెద్ద గనపతి విగ్రహం ఏర్పాటు చేసి ఘనంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. యంగ్‌స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాగణపతి మండపం ప్రతి రోజు మధ్యాహ్నం అన్నదానం, రాత్రి అల్పామారం అందిస్తూ భక్తుల మన్ననలు పొందుతున్నారు. గణేషున్ని దర్శించుకన్న కౌన్సిలర్లు అత్తెలిల శ్రీనివాస్‌చందన రవిందర్, భాగ్యలక్ష్మి దుర్గా ప్రసాద్‌లు గణేషుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యంగ్‌స్టార్ యూత్ అసోసియేషన్ వారు అతి పెద్ద గణపతిని ఏరాపటు చేసి నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ పట్టణ అధ్యక్షులు కైలాస ప్రభాకర్, బిఆర్‌ఎస్ యూత్ పట్టణ అధ్యక్షులు గడియారం స్వామి, బాలకుమార్, మల్లేశంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సిసిటి అధ్యక్షులుగా రాజా జోసెఫ్



దౌల్తాబాద్, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ దుబ్బాక నియోజకవర్గ పాస్టర్ల సంఘం అధ్య క్షులుగా మండల కేంద్రానికి చెందిన పాస్టర్ రాజా జోసెఫ్ ఎన్నికయ్యారు. శనివారం సిద్దిపేటలోని జిల్లా క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ సమావేశంలో రాజా జోసెఫ్‌నుఎన్నుకున్నారు. గౌరవ అద్యక్షులుగా మార్కు, ఉపాధ్యక్షులుగా దయారత్నం, సెక్రటరీగా జీవన్‌రాజ్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజా జోసెఫ్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పాస్టర్ల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ రాజేశ్వర్‌రావు ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జ్‌లు దాస్ ఎల్లం, బిఎస్ రూబెన్‌ల ఆధ్వర్యంలో కమిటీని ఎనునకున్నారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.




# బిఆర్‌ఎస్ అభ్యర్థి విషయంలో ఎలాంటి మార్పు ఉండదు

## సిడిసి ఛైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి



సంగారెడ్డి, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః ఎవరెన్ని జిమ్మిక్కులు వేసినా సంగారెడ్డి బిఆర్‌ఎస్ అభ్యర్థిగా చింతా ప్రభాకర్ ఉంటారని సిడిసి ఛైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి స్పష్టం చేశారు. శనివారం సదాశివపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొందరు ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా సంగారెడ్డి బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చింతా ప్రభాకరే ఉంటారని ఆయన స్పష్టం చేశారు. టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో సంగారెడ్డి నియోజకవర్గ స్థాయి ఉపాధ్యాయ పురస్కారాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సదాశివపేట పట్టణం, కొండాపూర్ మండలాలకు చెందిన 850 మంది ప్రైవేటు సంస్థల ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి మెమెంటో ఇచ్చి ప్రశంసా పత్రాలు అందజేశాలు. ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను చింతా ప్రభాకర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు చింతా ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాఆలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నరహరిరెడ్డి, మాజీ సిడిసి ఛైర్మన్ విజేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రఘునందన్‌రావు పరామర్శ



దౌల్తాబాద్, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండలంలోని సీనియర్ జర్నలిస్టు భాస్కర్ గౌడ్ సోదరుడైన మహ్మద్‌షాపూర్ గ్రామానికి చెందిన అబ్బగౌని ఆంజనేయులు గౌడ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ కార్పోరేట్ వైద్యం నిమిత్తం యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇంటికి చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు వారిని శనివారం పరామర్శించి భరోసా కల్పించారు. మెరుగైన వైద్య సేవలు అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాగా దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన కౌకూరి నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని వారిని పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా దౌల్తాబాద్ మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ చిత్తారి గౌడ్ తమ్ముడు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కిషన్, నాయకులు భూపాల్‌రెడ్డి, రామస్వామి గౌడ్, సత్యనారాయణ గౌడ్, రంజిత్‌గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# చదువుతోనే సమస్యలకు పరిష్కారం

## ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా షరీఫ్

చిన్నకోడూరు, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను నిత్యం పాఠశాలకు వెళ్లేలా ప్రోత్సహించాలని, చదువు ద్వారానే కుటుంబ, వ్యక్తిగత సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చిన్నకోడూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా షరీఫ్ అన్నారు. శనివారం పాఠశాలలో పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు అన్ని సమస్యలకు పరిష్కారమని, చిన్నారులు విద్యావంతులైతే తల్లిదండ్రుల సమస్యలన్నీ పరిష్కారమవుతాయన్నారు. ఉపాధ్యాయులు బోధించిన అంశాలను విద్యార్థులు చక్కగా నేర్చుకున్నట్లయితే భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు. పాఠశాలకు దాతలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రుల సమక్షంలో వారికి ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఆంగ్ల సంభాషణలు మూడవ తరగతి విద్యార్థుల వ్యక్తిగత పరిచయాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. తల్లిదండ్రులను సమావేశానికి భాజాభజంత్రీలతో విద్యార్థులచే పుష్పాలు ఒదించి ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు వేరువేరుగా ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, రింగ్‌బాల్, తొక్కుడుబిళ్ల వంటి ఆటలు నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు, వై.వి. సురేష్‌కుమార్, సునీత దేవకి, వాణిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ అందజేత

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఇప్పదయాకర్

దౌల్తాబాద్, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః మండల పరిధిలోని అహ్మద్‌నగర్ గ్రామంలో చిట్యాలకు చెందిన షేక్ జాహెద భర్త షాదుల్లా కుటుంబానికి రూ. 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఇప్ప దయాకర్ శనివారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఆదేశానుసారం నిరుపేద కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ అందించడం జరిగిందన్నారు. గ్రామాల్లో నిరుపేద కుటుంబాలు కార్పొరేట్ వైద్యం చేయించుకున్న వారు ఎంపి దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తిరుపతి, నాయకులు పఠాన్ మస్తాన్, గుంశా, షేక్ అలీ, షేక్ షాదుల్లా , జానీ తదితరులు పాల్గొన్నారు.జ

## పాపన్నపేటలో గణేష్ మండపం వద్ద అన్నదానం

### అన్నదాతలకు మండలి సభ్యుల సన్మానం



పాపన్నపేట, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః మండల కేంద్రమైన పాపన్నపేటలో దుర్గమ్మ గైని వద్ద గణేష్ పూజలు నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామంలోని వ్యాపారులు చెన్నారామ్ ప్రజాపతి, ప్రదీప్ ప్రజాపతిలు శనివారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మండలి సభ్యులు అన్నదాతలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి సభ్యులు శ్రీకాంత్, నరేష్, అభి, వంశీ, చరణ్, బాల గౌడ్, లడ్డు, దుర్గా ప్రసాద్ గౌడ్, శివ గౌడ్, సాగర్ గౌడ్, యాదగిరి పాల్గొన్నారు.

## ఛత్రపతి యువ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం

### పాల్గొన్న మహిళా కమీషన్ ఛైర్మన్ సునీత లక్ష్మారెడ్డి



కొల్చారం, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః మండల కేంద్రమైన కొల్చారంలో వినాయక చవితి పురస్కరించుకొని నవరాత్రుల సందర్భంగా శనివారం అన్నదాన వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్మన్ సునీత లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన వితరణలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఛత్రపతి యువజన సంఘ నాయకులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## సూర్యచైతన్య గణనాథునికి భక్తుల ప్రత్యేక పూజలు



దుబ్బాక, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః వినాయక చవితి సందర్భంగా దుబ్బాక పట్టణంలో వాడవాడలా నెలకొల్పిన గణనాథులు భక్తులచే ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. పట్టణంలోని 19వ వార్డులో సూర్య చైతన్య యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని వద్ద భక్తులు శనివారం రోజున గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, పాడిపంటలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. ప్రతి ఏటా గణనాథున్ని నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ గణనాథున్ని భక్తులు దర్శించుకొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు చంతల సాయి, చౌకి కృష్ణ , గజం వెంకటేష్, రంగం నవీన్,కారంపూరి వంశీ, బింగి వేణు, వడ్ల భాను తదితరులు పాల్గొన్నారు. 1

## వాల్మీకీ బోయ సంఘం కమిటీ నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు

### -మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్



దౌల్తాబాద్, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కుల సంఘాలకు సమప్రాధాన్యతస్తుందని దౌల్తాబాద్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు దౌల్తాతబాద్ మండల పరిధిలోని గోవిందాపూర్ గ్రామంలో వాల్మీకి బోయ కమిటీ హాల్ భవన నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు పత్రాన్ని దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గోవిందాపూర్‌లో కూడా అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు నడిపించామని ఆయన గుర్తు చేశారు. అలాగే కోనాయపల్లి గ్రామంలో రెడ్డి మున్నూరుకాపు సంఘ సభ్యులతో తెలంగాణ రాష్ట్రం చేసిన అభివృద్ధి పనులను వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఎంపి ప్రభాకర్‌రెడ్డిని దుబ్బాక ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేష్, వైస్ ఎంపిపి అల్లి శేఖర్‌రెడ్డి, బోయ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చక్రధర్ గౌడ్ చేయూత



సిద్దిపేట, సెప్టెంబర్, 23, మనం న్యూస్ ప్రతినిధిః ఆపదలో ఉన్నామంటే చాలు లేదనకుండా, కాదనకుండా సహాయం చేస్తూవస్తున్న చక్ర. దర్ గౌడ్ మరోసారి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. గోనెపల్లికి చెందిన తాళ్లపల్లి తిరుపతి గౌడ్ అనే వ్యక్తి అనారోగ్యం కారణంగా శనివారం మృతి చెందాడు. తిరుపతి గౌడ్ నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో పాటు వారికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. దీంతో తిరుపతిగౌడ్ మృతితో వారి కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. విషయం తెలుసుకున్న ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఛైర్మన్, బీజేపి నాయకులు చక్రధర్ గౌడ్ వారి కుటుంబాన్ని తన ఫౌండేషన్ ప్రతినిధుల ద్వారా పరామర్శించి ఓదార్చి, అధైర్య పడవద్దని, అండగా తాముంటామని ధైర్యం చెప్పారు. అదేవిధంగా వారి కుటుంబానికి తక్షణ సాయంగా తన సొంతంగా రూ. 25 వేల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## ఇళ్లు కూలిపోయిన వారికి ప్రభుత్వం ఆర్థిక సాయం

### ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



కొల్చారం, సెప్టెంబర్, 23, మనం న్యూస్ః ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొల్చారం మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన 28 మంది లబ్ధిదారులకు ప్రతి కుటుంబానికి రూ. 3200 నగదు ఇల్లు కూలిపోయినందుకు గాను శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఎంపిపి మంజుల కాశీనాథ్, జెడ్పిటిసి ముత్యంగారి మేఘమాల సంతోష్‌కుమార్, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆపద సమయంలో ఆపద్బాంధవుడిలా ఆదుకుంటున్నారన్నారు. కొల్చారం మండల వ్యాప్తంగా ఎస్సీ నిరుపేద కుటుంబాలకు సోమవారం రూ. 10 లక్షల ఆర్థిక సహాయం లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, గజిని వెంకట్ గౌడ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కరెంటు ఉమాదేవి రాజా గౌడ్, ఎంపిటిసి పాల్వంచ అరుణ కృష్ణ గౌడ్, మన్నె శ్రీనివాస్, ఆళ్ల మల్లారెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.